# మేడారంలో న్యూజిలాండ్ మావోరి తెగ సందడి

## గద్దల ప్రాంగణంలో హాకా నృత్య ప్రదర్శన

## కళాకారులతో కలిసి నృత్యం చేసిన మంత్రి సీతక్క





జనతా ప్రతినిధి ఎ ఎస్.ఎస్. తాడ్వాయి (ములుగు జిల్లా) , జనవరి 26, 2026 : ప్రపంచ ప్రఖ్యాత శ్రీ సమ్మక్క-సారలమ్మ మహాజాతర సందర్భంగా న్యూజిలాండ్‌కు చెందిన మావోరి తెగ (Maori Tribes) ప్రతినిధులు సోమవారం మేడారాన్ని సందర్శించారు. తెలంగాణ--న్యూజిలాండ్ సాంస్కృతిక మార్పిడి కార్యక్రమంలో భాగంగా ఈ పర్యటన జరగగా, మేడారం గద్దల ప్రాంగణంలో మావోరి తెగ వారి సంప్రదాయ నృత్యమైన "హాకా" నృత్యాన్ని వారు అద్భుతంగా ప్రదర్శించారు. హాకా నృత్యం అనేది మావోరి తెగలో యుద్ధానికి సిద్ధమయ్యే సమయంలో సైనికుల్లో ఉత్సాహం నింపేందుకు, శత్రువుల్లో భయాన్ని కలిగించేందుకు చేసే సంప్రదాయ నృత్యంగా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. ముఖభావాలు, కళ్ల కదలికలు, శరీర భంగిమలు, ఉత్సాహభరితమైన శబ్దాలతో ఈ నృత్యం అత్యంత ప్రభావవంతంగా సాగింది. గద్దల ప్రాంగణం మొత్తం ఉత్సాహంతో మార్మోగింది. పంచాయతీ రాజ్, స్త్రీ--శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో మావోరి తెగ ప్రతినిధులు మేడారం మహాజాతరను సందర్శించారు. హాకా నృత్య ప్రదర్శన సందర్భంగా మంత్రి సీతక్క స్వయంగా కళాకారులతో కలిసి నృత్యం చేసి వారి ఉత్సాహాన్ని పెంచారు. ఈ దృశ్యం అక్కడున్న భక్తులు, సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది.

ఆదివాసీ సంస్కృతికి సరిహద్దులు లేవు : మంత్రి సీతక్క

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ,

ఆదివాసీ సంస్కృతికి దేశ సరిహద్దులు, భాషలు అడ్డుకావని, ప్రపంచంలోని ఎక్కడున్నా ఆదివాసీలు అడవి, ప్రకృతి మీదే ఆధారపడి జీవనం సాగిస్తారని అన్నారు. ఆదివాసీ జీవన విధానం, సంప్రదాయాలు, విశ్వాసాలు ప్రపంచవ్యాప్తంగా ఒకే తత్వాన్ని ప్రతిబింబిస్తాయని ఆమె పేర్కొన్నారు. సమ్మక్క-సారలమ్మ మహాజాతర కూడా అదే ఆదివాసీ ఆత్మీయత, ప్రకృతి ఆరాధనకు ప్రతీక అని తెలిపారు. అనంతరం మావోరి తెగ ప్రతినిధులను గద్దల వద్దకు తీసుకెళ్లి వన దేవతల దర్శనం చేయించారు. సమ్మక్క-సారలమ్మ వన దేవతల చరిత్ర, వైభవం, ఆదివాసీ సంప్రదాయాల విశిష్టతను మంత్రి సీతక్క స్వయంగా వారికి వివరించారు. ఈ సందర్భంగా బంగారం, వన దేవతల ప్రసాదాన్ని అందజేసి మావోరి తెగ ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ఘణతంత్ర్య దినోత్సవ వేడుకలు



తిమ్మాపూర్, జనతా న్యూస్ : తిమ్మాపూర్ మండలంలో ఘణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం ఉదయం ప్రభుత్వ, ప్రైవేటు ఆఫీసులతో అధికారులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. తిమ్మాపూర్ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కర్ర శ్రీనివాస రెడ్డి, ఎల్ఎండీ పోలీస్ స్టేషన్ లో సీఐ సదన్ కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాజీవ్ మల్హోత్ర జెండా ఎగురవేసినారు. కరీంనగర్ రవాణాశాఖ కార్యాలయంలో డీటీవో శ్రీకాంత్ చక్రవర్తి, ఎల్ఎండీలోని నీటిపారుదల శాఖ ఆఫీసులో డీసీఈ రాధాకృష్ణ, తిమ్మాపూర్ మోడల్ స్కూల్ లో ప్రిన్సిపాల్ వనజ, అల్గునూర్ లోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలల్లో, కేంద్రీయ విద్యాలయంలో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, విద్యా సంస్థల్లో, గ్రామ పంచాయతీలు, సహకార సంఘాలు, కుల సంఘాలు, పొదుపు సంఘాలు, యువజన సంఘాలు, కరీంనగర్ డెయిరీ సెంటర్లలో జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించి, గౌరవవందనం చేశారు. ఈ కార్యక్రమాల్లో డెప్యూటీ తహశీల్దార్ రాకేశ్, ఏఈ సురేందర్ రెడ్డి, ఆర్ఐ లు లక్ష్మారెడ్డి, రవీంధర్, ఎంపీడీవో ఆఫీసు పర్యవేక్షకులు శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయికి బేగంపేట క్రీడాకారుడు



జనత న్యూస్ బెజ్జంకి : మండల కేంద్రంలో ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న బేగంపేట గ్రామానికి చెందిన జనగాం సాయి చరణ్ జనవరి 30 నుండి ఫిబ్రవరి 2 వరకు మహారాష్ట్ర నాగపూర్ లో జరిగే 69వ ఎస్ జి ఎఫ్ అండర్ 19 సాఫ్ట్ బాల్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ ఏ దేవస్వామి పత్రికా ప్రకటనలో తెలిపారు. ఇటీవల బెల్లంపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో గోల్డ్ మెడల్ సాధించి జాతీయస్థాయి క్రీడలకు సిద్ధమైన విద్యార్థిని అధ్యాపక బృందం అభినందించారు. గ్రామానికి చెందిన జనగం వసంత శంకర్ ల కుమారుడు జాతీయస్థాయి పోటీకి ఎంపిక పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి




కరీంనగర్ , జనవరి 26 : కరీంనగర్ నగరంలోని అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ నాయకుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. వేడుకల సందర్భంగా నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నృత్యాలు, గీతాలు, నాటికలతో వేడుకలు ఉత్సాహభరితంగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాల్స్, బోధన--బోధనేతర సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో పలు ప్రాంతాల్లో జాతీయ జెండాల ఆవిష్కరణ

ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు



పెద్దపల్లి ఎ జనవరి 26 : 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పలు ప్రాంతాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం -- గాంధీ విగ్రహం వద్ద, పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయం, రిక్రియేషన్ క్లబ్, జెండా చౌరస్తా, తిలక్ నగర్, పెద్ద మసీదు వద్ద, రాంపల్లి డబల్ బెడ్ రూమ్ సముదాయంలో

స్థానిక నాయకులతో కలిసి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, ఆర్డీవో, తహసీల్దార్లు, పోలీస్ అధికారులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని జాతరకు ఆహ్వానించిన దేవక్కపల్లి జాతర కమిటీ



జనత న్యూస్ బెజ్జంకి : జనవరి 28 నుండి మండలంలోని దేవక్కపల్లి గ్రామంలో నిర్వహిస్తున్నటువంటి సమ్మక్క సారక్క జాతర మహోత్సవానికి రావాల్సిందని హుస్నాబాద్ శాసనసభ్యులు మరియు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు సోమవారం హుస్నాబాద్ క్యాంప్ కార్యాలయంలో కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందించారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ చైర్మన్ జంగిడి సంజీవరెడ్డి, కమిటీ సభ్యులు కొండం మల్లారెడ్డి, బెజ్జంకి మండల రైతు బంధు సమితి మాజీ చైర్మన్ ఒంటెల సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలి

దాచారం సర్పంచ్ బైర మానస రాజేందర్.




జనత న్యూస్ బెజ్జంకి: మండలంలోని దాచారం ప్రభుత్వ పాఠశాలలో సోమవారం నిర్వహించిన గణతంత్ర వేడుకలకు గ్రామ సర్పంచ్ బైర మానస రాజేందర్ హాజరై, ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు , క్రీడల పట్ల ఆసక్తి కనబరిచాలని, స్వాతంత్ర పోరాటాన్ని, గణతంత్ర స్ఫూర్తిని , రాజ్యాంగ విలువల్ని గౌరవిస్తూ, తమ వ్యక్తిగత అభివృద్ధితోపాటు, గ్రామ, దేశాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దిటి బాల నర్సు, వార్డు సభ్యులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకున్న పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు



జనత న్యూస్ బెజ్జంకి : మండలంలోని, మండల కేంద్రంతోపాటు, వివిధ గ్రామాలలో పాఠశాలలు , ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలలో సంబంధిత అధికారులు, ప్రధానోపాధ్యాయులు, వివిధ గ్రామాల సర్పంచులు జాతీయ జెండా ఆవిష్కరించి 77వ గణతంత్ర వేడుకలను విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రత్యేక వేషాధారంలో అలరించారు.

# అలుగునూర్ బీఆర్ఎస్ అధ్యక్షునిగా మహేందర్



తిమ్మాపూర్, జనతా న్యూస్ : బీఆర్ఎస్ 8 వ డివిజన్ అధ్యక్షునిగా సల్ల మహేందర్ ను నియమించినట్లు కరీంనగర్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆదేశాల మేరకు నియామక పత్రమును అందజేసినట్లు హరిశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. . 8వ డివిజన్ ఎన్నికల పార్టీ ఇన్చార్జి కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి,

నాయకులు నాయిని వెంకటరెడ్డి, మారం వీరన్న యాదవ్, గట్టేపల్లి దీపక్, లంక రవి బోకేను అందించి అభినందనలు తెలిపారు. అలుగునూర్ లో బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధితో పాటు కార్పొరేటర్ అభ్యర్థి గెలుపుకోసం కృషి చేస్తానని సల్ల మహేందర్ తెలిపారు.

# టీఎన్జీవోల ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**టీఎన్జీవోల భవనంలో జెండా ఆవిష్కరణ**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ఘన సన్మానం**



కరీంనగర్, జనవరి 26 : తెలంగాణ ఎన్జీవోల సంఘం (టీఎన్జీవోలు) ఆధ్వర్యంలో కరీంనగర్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోల భవనంలో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేడుకల్లో భాగంగా టీఎన్జీవోలు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన జెండా వందన కార్యక్రమానికి, అలాగే పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన గణతంత్ర వేడుకలకు సభ్యులు హాజరై జాతీయ పతాకానికి వందనం సమర్పించారు. అనంతరం కలెక్టరేట్‌లో జరిగిన 'ఎట్ హోం' కార్యక్రమంలో పాల్గొని, జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయిలో విశిష్ట అవార్డు పొందిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, IAS ను టీఎన్జీవోల తరపున పూలగుచ్ఛం, శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, ఎన్నికల అధికారులు మరియు సిబ్బంది సమిష్టి కృషి వల్లనే ఈ అవార్డు సాధ్యమైందని పేర్కొంటూ వారిని అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు: టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంఘ్యం లక్ష్మణరావు, కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, రాగి శ్రీనివాస్, మడిపల్లి కాళీచరణ్, నరసింహారావు, అరవింద్ రెడ్డి, ఒంటెల రవీందర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, గంగార రమేష్, ఏవి రాజేశ్వరరావు, రాజేష్ భరద్వాజ్, పోలు కిషన్, కామ సతీష్, సుమంత్ రావు, నాగరాజు, వాస్తవికు శ్రీమాన్ రెడ్డి, శారద, సబితా, లత, శైలజ, హరి ప్రియ. నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్ష--కార్యదర్శులు కోట రామస్వామి, శంకర్, శ్రీనివాసరావు, నగేష్ గౌడ్, లవ కుమార్, నాగుల అనిల్, పవన్, వెంకట్ రెడ్డి, అస్గర్, కమలాకర్, పూర్ణచందర్ రెడ్డి, కరుణాకర్ తదితర ఉద్యోగులు, ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# కరీంనగర్ మార్కెట్ రోడ్ శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఉత్సవ కమిటీ నియామకం



కరీంనగర్ ఎ జనవరి 26, 2026 : కరీంనగర్ మార్కెట్ రోడ్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం బ్రహ్మోత్సవాల నిర్వహణ కోసం ఉత్సవ కమిటీని దేవాదాయ శాఖ నియమించింది. తెలంగాణ ధార్మిక మరియు హిందూ మత సంస్థలు, ఎండోమెంట్స్ చట్టం సెక్షన్--15 ప్రకారం జారీ చేసిన ఉత్తర్వులతో 11 మంది సభ్యులతో కూడిన కమిటీ ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. కరీంనగర్ పట్టణానికి చెందిన అన్ని వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ కమిటీ సభ్యులను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఈ కమిటీ 24.01.2026 నుండి 01.02.2026 వరకు పదవిలో కొనసాగుతూ, బ్రహ్మోత్సవాలు శాంతియుతంగా, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించే బాధ్యతలు చేపట్టనుంది.

**ఉత్సవ కమిటీ సభ్యులు:**

సిరిపురం మనోజ్ కుమార్, కోమండ్ల శిరీష, చందా లక్ష్మీనారాయణ, తోట రాజేందర్, వంగల విద్యా సాగర్, మిట్ట కుమార స్వామి, చెప్యాల రాజి రెడ్డి, ఉప్పల బాలాజీ, కూన దామోదర్, ఎనుగుర్తి రమేష్, గోనె స్వప్న శ్రీ. ఉత్సవ కమిటీ సభ్యులు నియామకంపై హర్షం వ్యక్తం చేస్తూ, అవకాశం కల్పించినందుకు దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, రాష్ట్ర రవాణా--బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆలయ ఈఓ, ధర్మకర్తలు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# వాగ్దేవి క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**ముఖ్య అతిథిగా హాజరైన వాసవి క్లబ్ రీజియన్ సెక్రటరీ మాడిశెట్టి ఉమాదేవి**




కరీంనగర్, జనవరి 26 : స్థానిక బస్టాండ్‌లో వాగ్దేవి క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ రీజియన్ సెక్రటరీ మాడిశెట్టి ఉమాదేవి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పాటు స్పాన్సర్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో సుమారు 60 మందికి పైగా భోజనం పంపిణీ చేశారు. సేవా కార్యక్రమంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి స్థానికులు, ప్రయాణికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వాగ్దేవి క్లబ్ అధ్యక్షురాలు గంప హరిణి, సెక్రటరీ విశాల, అభిలాష్, మాడిశెట్టి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





## దేశభక్తి వాతావరణంలో పతాకావిష్కరణ కార్యక్రమాలు

కరీంనగర్. జనవరి 26 : కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో దేశభక్తి భావాలతో కూడిన వాతావరణం నెలకొనగా, అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని క్వార్టర్స్ గార్డ్స్ మరియు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ వద్ద పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. పోలీసు దళాల గౌరవ వందనం మధ్య త్రివర్ణ పతాకం ఎగురవేయడంతో కమిషనరేట్ ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. అలాగే కమిషనరేట్ పరిపాలన కార్యాలయం (జూూ) వద్ద అడిషనల్ డీసీపీ (అడ్మిన్) వెంకటరమణ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమం అంతటా క్రమశిక్షణ, గౌరవం, దేశభక్తి స్పష్టంగా ప్రతిఫలించాయి. వేడుకల్లో భాగంగా కమిషనరేట్‌కు చెందిన పలువురు పోలీస్ ఉన్నతాధికారులు, మినిస్టీరియల్ విభాగం అధికారులు, పోలీస్ సిబ్బంది, పోలీస్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అధికారులు, సిబ్బంది పరస్పరం గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వేడుకలు శాంతియుతంగా, సక్రమంగా కొనసాగి ముగిశాయి.





# కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

కరీంనగర్, జనవరి 26 : 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ మేడిపల్లి సత్యం హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెలిచాల రాజేందర్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, పీసీసీ ప్రధాన కార్యదర్శి రహమత్ హుస్సేన్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ తదితర నేతలతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు, పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ వేడుకల్లో పత్తి మధుకర్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఎండి తాజ్, బానోతు శ్రవణ్ నాయక్, కొర్వి అరుణ్ కుమార్, కర్ర సత్త ప్రసన్నారెడ్డి, వెన్నం రజిత రెడ్డి, గడ్డం విలాస్ రెడ్డి, మహమ్మద్ అజీమ్, మునిగంటి అనిల్,



కుర్రపోచయ్య, ఎండి చాంద్, బత్తిని చంద్రయ్య గౌడ్, మాదాసు శ్రీనివాస్, జొన్నల రమేష్, హాజీ, అహమ్మద్ అలీ, ఆసిఫ్, ముక్క భాస్కర్, ఊరడి లతా, ములకల ప్రవీణ్, జక్కని ఉమాపతి, విక్టర్, సిరికొండ శివప్రసాద్, నాగుల సతీష్, ఓకంటి రవీందర్ రెడ్డి, సత్తినేని శ్రీకాంత్, మాజీద్ అలీ ఖాన్, సుదర్శన్, శిల్ప, చింతల కిషన్, పొలాస వాసు, సలీమ్ ఉద్దీన్, అహ్మద్ హుస్సేన్, నూనె గోపాల్ రెడ్డి, రాచర్ల పద్మ, కట్ట సింహ రాజ్ చారి, ఎర్ర శ్రీనివాస్, సుధాకర్ నాయక్, రంగనాయక తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నగరపాలక సంస్థ, సుడా కార్యాలయాల్లో జాతీయ పతాకావిష్కరణ**

కరీంనగర్. జనవరి 26 : కరీంనగర్ నగరంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. నగరపాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపిస్తూ గౌరవ వందనం చేశారు. అనంతరం సుడా (ాఖణూా) కార్యాలయంలో సుడా చైర్మన్ నరేందర్ రెడ్డితో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఇక మరోవైపు క్యాంపు కార్యాలయాల్లో కూడా మున్సిపల్ కమిషనర్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.



